## 4

# క్రైస్తవునికి భక్తిపూర్వకమై నిర్ణయాలు

## (ఎఫెసీయులకు 4:1-6)

బైబిల్లోని అద్భుత సంఘటనల్లో ఒకటి 1 రాజులు 18లో కనబడుతుంది. ఏలియా, అత్యంత ధైర్యశాలియై దేవుని ప్రతినిధిగా ఇక్కడ కనబడుతున్నాడు. దేవుని ప్రవక్తలు చంపబడగా, అన్య దేవతారాధనయై బయలు, అషేరా, బయలు యొక్క "రాణి," దేవతారాధన ప్రాచుర్యంలో ఉంది. యెహోవా దేవుని సేవించుటకు నిశ్చయించుకున్న వారిని హింసించి చంపివేస్తున్నారు. ఆ అన్యజనుల మీదకు దేవుడు మూడు సంవత్సరాల కరువును శిక్షాతీర్పుగా పంపగా అది వారిలో మరింత పగను రేపింది. ఇది సత్య దేవుని యెడల తమ భక్తిని చాటుకునే సులభ సమయం కాదు. పరిస్థితి అంతా అనుకూలంగా లేనప్పుడు, ఏలియా నిలిచి అన్యయాజకులకు సవాలు విసురుతున్నాడు (18:1-18).

ఈ సవాలుకరమైన పోటీ కర్మేలు పర్వతం మీద యెహోవా దేవుని ఒక్క ప్రవక్తకు బయలు, అషేరా దేవతల 850 మంది ప్రవక్తల మధ్య చోటు చేసుకుంది (18:19). పోటీకు ముందు ఏలియా నిలువబడి ఇలా అన్నాడు – "ఎన్నాళ్ళ మట్టుకు మీరు రెండు తలంపుల మధ్య తడబడచుందురు? యెహోవా దేవుడైతే ఆయనను అనుసరించి, బయలు దేవుడైతే వానిననుసరించుడి" (18:21). అలా పోటీ ప్రారంభమైంది. ఏలియా నిజదేవుని శక్తిని చూపించాడు (18:30-38). జరిగిన దానిని చూసినవారందరూ ఆశ్చర్యపడ్డారు. "అంతట జనులందరు దాని చూసి సాగిలపడి – యెహోవాయే దేవుడు, యెహోవాయే దేవుడు" అని కేకలువేసిరి (18:39). ప్రజలు ఒక నిర్ణయం తీసుకొన్నారు, అది క్రియకు వారిని నడిపించింది (18:40).

బైబిలుయందంతటను, దేవుడు తనను అనుసరించేందుకు ప్రజలుకు అవకాశం ఇచ్చాడు. దేవునికి విధేయులైన వారు జీవమును కనుగొంటారు (ద్వితియోపదేశకాండము 30:19; 32:47). దేవునితో సరైన సంబంధాన్ని కలిగి దాని ప్రకారం ఉండే వారే "జీవం" గలవారని వాక్యం బోధిస్తుంది (చూడండి యిర్మీయా 38:20; ఆమోసు 5:4; హబక్కూకు 2:4; యోహాను 3:15, 16, 36).

క్రైస్తవుడు దేవుని అనుసరించాలనుకుంటాడు. ఎందుకంటే దేవుని చిత్తానికి లోబడియుండడం ద్వారానే నిత్యజీవం దొరుకుతుందని అతనికి తెలుసు (యోహాను 5:25-29). విశ్వసించినవారు చీకటి నుండి "జీవపు వెలుగు" లోనికి వస్తారని ప్రభువు చెప్పారు (యోహాను 8:12). చీకటినుండి వెలుగులోకి మీరు దాటారు. ఎందుకంటే, మీ జీవితంలో దేవుని ఆజ్ఞలను అనుసరించాలని మీరు తీర్మానించుకున్నారు. ఈ తీర్మానం మీ జీవితంపై ప్రభావం చూపిస్తుంది. ఇదివరకు చేయని పనులను మీరు ఇప్పుడు చేసేందుకు నిర్ణయించుకున్నారు. క్రైస్తవుడైనప్పుడు దేవుని ఆజ్ఞల ప్రకారంగా మీ మనస్సును త్రిప్పుకున్నారు. ఈ మార్పును "నూతనపరచడం" అని పిలువబడుతుంది (రోమీయులకు 12:1, 2). అవిశ్వాసులకంటే

క్రైస్తవులే భిన్నమైన నిర్ణయాలు తీసుకుంటారు!

ఒకవ్యక్తి మారుమనస్సు నొందినప్పుడు జరిగే మార్పుల గురించి పౌలు ఎఫెసీయులకు 4 నుండి 6 అధ్యాయాల్లో వివరిస్తున్నాడు. ఎఫెసీయులకు 4:1-6ను జాగ్రత్తగా పరిశీలించి, నిర్ణయం తీసుకోవడంలో ఎలాంటి మార్పు కలుగుతుందో గమనించండి. క్రైస్తవుడవడం మీ తీర్మానాలను ఎలా ప్రభావితం చేస్తాయో, ఆ మూడు ప్రాంతాలను ఈ వచనాలు వివరిస్తున్నాయి.

## క్రీస్తును పోలిన వైఖరిలో తీర్మానం

నిజమైన మార్పు వైఖరినీ మారుస్తుంది! మార్పుకు ముందు ఒకరి వైఖరి అతని స్వార్థం, గర్వం చేత ఆధీనమైయుంటాయి. మార్పు తరువాత, అతని వైఖరి దేవునికి మహిమ ఎలా తేవాలన్న ఆలోచనల మీద ఆధారపడియుంటుంది. స్వార్థ పూరిత ఆలోచనలనుండి ఇతరులను గురించిన ఆలోచనలకు తన వైఖరి ఎలా మారిందన్న విషయాన్ని పౌలు మాటలు తెలియజేస్తున్నాయి – "నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడియున్నాను. ఇకను జీవించువాడను నేను కాదు. క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. నీనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, నా కొరకు తన్ను తాను అప్పగించుకొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసము వలన జీవించుచున్నాను" (గలతీయులకు 2:20).

మార్పు యొక్క మార్చగల శక్తి ఒకరి వైఖరి మీద పనిచేయడాన్ని ఒనేసిము విషయంలో స్పష్టంగా చూస్తాము. ఈ బానిస స్వార్థపూరిత వైఖరి గలవాడై ఫిలేమోను ఇంటినుండి పారిపోయాడు. అది అతడ్ని "విలువలేని వానిగా" చేసింది. ఒనేసిము సువార్తను విని, దానికి లోబడినప్పుడు అతడు "విలువైనవానిగా" అయ్యాడు. ఇతని వైఖరి మార్పు గురించి పౌలు ఇలా వ్రాస్తున్నాడు – "నా బంధకములలో నేను కనిన నా కుమారుడగు ఒనేసిము కోసరము నిన్ను వేడుకొనుచున్నాను. అతడు మునుపు నీకు నిష్ప్రయోజనమైనవాడే గాని, ఇప్పుడు నీకును నాకును ప్రయోజనకరమైన వాడాయెను" (ఫిలేమోను 10, 11).

నూతన క్రైస్తవునికి ఉన్న అతిపెద్ద సవాలు తన వైఖరిని మార్చుకోవడం. తన గురించే ఆలోచించడం బదులు అతడిప్పుడు ఇతరుల గురించి ఆలోచించాలి. అందుకే క్రీస్తు ఇలా అన్నారు – "ఎవడైనను నన్ను వెంబడింపగోరినయెడల తన్నుతాను ఉపేక్షించుకుని, ప్రతి దినము తన సిలువను ఎత్తుకుని నన్ను వెంబడింపవలెను" (లూకా 9:23).

వైఖరిలో వచ్చే మూడు ప్రధాన మార్పుల గురించి ఎఫెసీయులకు 4:1-6లో చూస్తున్నాము. ఒక వ్యక్తి తాను దేవుని పని నిమిత్తం పరిశుద్ధపరచబడియున్నానని గుర్తించినప్పుడు ఈ మార్పులు జరుగుతాయి (చూడండి హెబ్రీయులకు 10:20; KJV). ఇవి పరిశుద్ధతకు సంబంధిత వైఖరులు.

*మొదటిగా, క్రైస్తవులకు "వినయత" ఉండాలి.* క్రీస్తు వలె ఉండుటకు ప్రయత్నిస్తున్న వ్యక్తి ప్రతీది తన ఇష్ట ప్రకారం ఉండాలనుకోడు. తన ఇష్టం కంటే ఇతరుల ఇష్టాన్నే ముందు పరిగణిస్తాడు. ఇతరులకు మంచి ఆలోచనలు వస్తుంటాయని మార్పుచెందిన హృదయం చెప్తుంది. తొందరపాటు వలన వినయ స్వభావము నాశనమవుతుందని వాక్యం హెచ్చరిస్తుంది (ఫిలిప్పీయులకు 2:3; యాకోబు 3:14). కొంతమంది విధేయత బదులు గర్వానికి చోటు ఇస్తారు. ఆ గర్వం వలన అతడు వెనుక నిలబడి, "ఆ ఆలోచన పనిచేయదని నేనే చెప్పాను.

కానీ వాళ్ళు నా మాట వినలేదు. చూడు ఎంత గందరగోళం అయ్యిందో ఇప్పుడు" అని అంటుంటారు. దానికి భిన్నంగా, క్రీస్తును పోలిన వైఖరి వినయతను ప్రోత్సాహిస్తూ మొండి ఆలోచనలను సిలువ వేస్తుంది.

*రెండవదిగా, క్రైస్తవులకు "మృదుత్వము" అవసరము.* ఇది వినయ స్వభావమును బట్టి కలుగుతుంది. ఒక వ్యక్తి అన్ని విషయాలలో అతడే ముగింపుకాదని, ఖచ్చితం కాదని, అతని యోచనలే ఉత్తమ యోచనలు కాదని గ్రహించినప్పుడు సాత్వీకం కలుగుతుంది. దీని వలన అతడు దయగా, సహాయంగా, సేవ చేయువానిగా, కనికరంగా, మృదువుగా ఉండగలడు. మృదుత్వములో ఇతరుల అభిప్రాయాలకు సానుకూలంగా ఉండడం కూడా ఉంటుంది (లూకా 6:35; రోమీయులకు 12:10; చూడండి కొలొస్సయులకు 3:12). నిజంగా మార్పుచెందినవాడు తన చుట్టువున్న వారందరినీ ఆశ్చర్యపరుస్తాడు. ఎందుకంటే, అతడు పరిశుద్ధత యొక్క సేవా హృదయాన్ని కలిగి స్వార్థం లేకుండా యుంటాడు.

*మూడవదిగా, క్రైస్తవులు "ఓర్పు" కలిగి యుండాలి.* కొన్ని బైబిలు తర్జుమాలు ఈ పదాన్ని "దీర్ఘ శాంతము" అని అనువదించాయి (చూడండి KJV). అనగా క్రైస్తవుడు తన పరిస్థితి లేదా ఒక వ్యక్తితో సమస్యను పరిష్కరించుకునేందుకు "దీర్ఘకాలం పాటు" ఓర్మితో సహించాలని సూచిస్తుంది. క్రైస్తవ జీవితం మామూలు జీవితం కాదు. అనేక సమస్యలు నిరాశలు ఎదురవుతాయి. మారినవారి దీర్ఘశాంతాన్ని కలిగియుండగలడు ఎందుకంటే, తన దేవుడు ప్రతి దాని విషయమై శ్రద్ధ వహిస్తాడని అతనికి తెలుసు. యెరూషలేములో తాను ఎదుర్కొనబోయే సమస్యల గురించి చెప్తున్నప్పుడు పౌలు కూడా ఇదే వైఖరిని చూపించాడు. పౌలుతో కూడా ప్రయాణం చేసిన వారు ఆ పరిస్థితులను తట్టుకుని "ప్రభువు చిత్తము జరుగును గాక" అని చెప్పునట్లు చేసింది (అపొస్తలు కార్యములు 21:14బి).

ఈ వైఖరుల వలన క్రైస్తవుడు స్వార్థాన్ని అధిగమించి ఆనందించి, మరింత సాధుత్వంగా మారడం వలన ఇతరుల సహవాసాన్ని ఆనందించి, దేవుడే అన్నీ చూసుకుంటాడు అని ఎరిగి సమస్యలలో ఓర్పు వహించినట్లు నేర్చుకుంటాడు. ఈ "వైఖరి మార్పు వలన" క్రైస్తవుడు గొప్ప సమాధానాన్ని పొందుతాడు! (చూడండి ఫిలిప్పీయులకు 4:4-8.)

## సమర్పణా ప్రేమ యొక్క తీర్మానం

క్రైస్తవుల నడవడికలో ప్రాధానమైన నియమం ప్రేమ ఇది పరిశుద్ధపరచబడిన ప్రేమ అని గుర్తించుకోండి. ఇది పరిశుద్ధమైనది. ఈ నూతన ప్రేమ పాత ప్రేమను అధిగమించింది. మారక ముందు మన ప్రేమ స్వార్థపూరితమైనది, అది మన స్వార్థ ఇచ్ఛలను అనుసరించినదైయుంది. మార్పుచెందక ముందు మన ప్రేమ ఇలా మాట్లాడేది – "నా గురించి శ్రద్ధ వహించాలి." "నేనే మొదటి స్థానంలో ఉండాలి!" మారిన తరువాత, వైఖరి మారిపోతుంది: ఇప్పుడు ప్రేమ స్వార్థంగా గాకుండా ఇతరుల కోసం ఉంటుంది! నూతన విశ్వాసి తనలోనున్న స్వార్థం "ఉపేక్షించబడింది," "పోయింది," "సిలువవేయబడింది" అని గ్రహిస్తాడు (చూడండి మత్తయి 16:24; లూకా 9:24; గలతీయులకు 2:20).

మార్పునొందిన ఈ ప్రేమ పరిచర్య చేసేది, సహాయం చేసే ప్రేమ (*అగాపే*) ఇది మన దేవుని ప్రేమను అనుకరించేలా చేసింది (రోమీయులకు 5:8). ఈ మార్పుచెందిన ప్రేమ లోకాన్ని ఆశ్చర్యపరుస్తుంది. నూతన విశ్వాసిలో మార్పు చెందిన ప్రేమను చూసినప్పుడు

ఇతరులు ఆశ్చర్యపోతారు. ఒకప్పుడు త్రాగుబోతుగా నుండి మారుమనస్సు పొందిన వ్యక్తిని గురించిన ఒక పాత కథ ఉంది. కొంతమంది ఆ ప్రాంత వాసులు అతని మార్పును శంకించారు కూడాను! ఒక రోజున ఆ పట్టణంలో వదురబోతు సంఘాన్ని, బైబిలును, దేవుణ్ణి ఎగతాళి చేస్తూ మాట్లాడుతున్నాడు. అంతేకాదు ఆ వదురుబోతు మార్పును గురించి కూడా ఎగతాళి చేస్తున్నాడు. అప్పుడు మారుమనస్సు నొందిన వ్యక్తి కుమారుడు ఆ గుంపులో నుండి అతని మాటలు విని, "దయచేసి ఆపండి, మా నాన్న జనాలను మోసగిస్తున్నాడని లేదా మతి భ్రమించిందని అనవద్దు. అతడు క్రైస్తవుడైనప్పుడు నుండి అతడు మారిపోయాడు. చెడ్డమాటలు మాట్లాడడం లేదు. ఎవరినీ కొట్టటం లేదు. అంతేకాదు భోజనం ముందు ప్రార్థన కూడా చేస్తున్నాడు. మిష్టర్, మా నాన్న ఎవరినీ మోసగించడం లేదు. అతనికి మతి భ్రమించియుంటే అతన్నలా వదిలేయి – అతనికి ఇదివరకున్న మనసుకంటే ఇది ఎంతో మంచిమనస్సు!" అని అన్నాడు.

నూతన క్రైస్తవుడు భిన్నంగా ప్రేమించేందుకు తీర్మానించుకుంటాడు. మీరిప్పుడు క్రైస్తవులు, పరలోకమందున్న మీ తండ్రి యొక్క పరిశుద్ధ ప్రేమతో మీరు ఇతరులను ప్రేమించాలి. దేవుడు ప్రేమించిన విధంగా, క్రైస్తవునిగా, మీరు అందరిని ప్రేమించుటకు నిర్ణయించు కొన్నారా?

## ఆత్మీయ లక్ష్యాల తీర్మానం

క్రైస్తవులుగా మీ జీవితంలో నిజమైన లక్ష్యం ఏమిటి? మీకేది అత్యంత ప్రాముఖ్యమైనది? క్రైస్తవుడైన తర్వాత లక్ష్యాలు ఎలా మారిపోతాయనేందుకు పౌలు మంచి ఉదాహరణ ఫిలిప్పీయులకు చెప్తున్నాడు. అతడు క్రైస్తవుడగుటకు ముందు ఈ లోకపర ఆధిక్యత, ఘనత, హోదాను కోరుకున్నాడు. క్రైస్తవుడైన తరువాత, వీటన్నిటిని "నష్టముగా" ఎంచుతున్నాడు. (చూడండి ఫిలిప్పీయులకు 3:4–8.) పౌలుకు ఒక్కటే నూతన లక్ష్యం ఉంది: క్రీస్తు మహిమపరచబడునట్లుగా జీవించడం (3:7–14). జీవితపు ఈ ఉద్దేశాన్ని ప్రతి ఒక్కరూ పంచుకోవాలని అతడు చెప్తున్నాడు (3:17–21).

పౌలు ఎఫెస్సీయులకు వ్రాస్తూ ఇదే లక్ష్యాన్ని పేర్కొంటున్నాడు. దేవుడు, క్రీస్తు తమ జీవితాలలో మహిమ పరచబడునట్లుగా జీవించాలని ఎఫెసులోనున్న క్రైస్తవులను అతడు కోరుతున్నాడు. ఈ లక్ష్యాన్ని రెండు మాటలలో స్పష్టం చేస్తున్నాడు.

*క్రైస్తవులు "పిలువబడిన పిలుపుకు తగినట్లుగా" నడుచుకొనవలెను* (4:1). క్రైస్తవుల లక్ష్యాలు తామున్న లోకంలో ఎలాంటి ప్రభావం చూపిస్తున్నాయన్న విషయం వైపు తన పాఠకుల దృష్టిని తీసుకు వెళ్తున్నాడు. పాపులను క్రైస్తవులయ్యేందుకు సువార్త పిలుస్తుంది (2 థెస్సలొనీకయులకు 2:14). లోకాన్ని విడిచిపెట్టేందుకు, పిలుపు ఇది. అలాగే క్రీస్తు శరీరములో ఉండేందుకు దేవుని ప్రామాణికత ప్రకారం జీవించేందుకు పిలుపు ఇది (కొలొస్సయులకు 1:13). ఈ పిలుపు ఎంతో ఆధిక్యత గలది. ఇది అద్భుత ఆశీర్వాదాలనందిస్తుంది. ఈ పిలుపుకు స్పందించి అంగీకరించిన వారు దేవునికి ఘనత తెచ్చే విధంగా జీవించే (నడిచే) బాధ్యత కలిగియుంటారు. ఉదాహరణకు, దొంగిలించేవారు ఇక దొంగిలించరు, అబద్ధమాడే వారు ఇక సత్యమే మాట్లాడుతారు, అనైతికంగా జీవించిన వారు పరిశుద్ధంగా జీవిస్తారు. క్రైస్తవుడగుట ద్వారా దేవునికి ఘనత మహిమలను తీసుకురావాలన్న

లక్ష్యాన్ని ప్రతి ఒక్కరూ కలిగియుండాలి (గలతీయులకు 6:14). మీరిప్పుడు క్రైస్తవులు కాబట్టి మీరు చేస్తున్న ప్రతి పని ద్వారా దేవుని ముఖంలో ఆనందం ఉండాలి. ఎందుకంటే, మీ ప్రవర్తన ఆయన్ను సంతోషపెడుతుంది. మీ పనిచోటలో? ... ఇంటిలో? ... మీ ఖాళీ సమయంలో? ... స్నేహితులతో? ... తోటి ఉద్యోగులతో? దేవునికి ఘనత తేవడం ఎలా? సువార్త ద్వారా ఆయన మిమ్ములను పిలిచినప్పుడు దేవుని రక్షణను మీరు అంగీకరించారు? దాని ద్వారా మీ జీవితపు లక్ష్యాలలో పరిశుద్ధమైన తీర్మానాలను చేయవలసిన బాధ్యత ఇయ్యబడింది.

*క్రైస్తవులు "సమాధానమను బంధము చేత ఆత్మ కలిగించు ఐక్యతను కాపాడు కొనుటయందు శ్రద్ధ కలిగినవారై యుండవలెను"* (4:3). లక్ష్యాలు దేవుని సంఘమును ఎలా ప్రభావితం చేస్తాయన్న విషయాన్ని పౌలు చెప్తున్నాడు. క్రీస్తు సంఘంలోనున్న ప్రతి ఒక్కరూ ఐక్యత కలిగియుండాలి. గమనించండి, ఏ రకమైన ఐక్యతయైన పరవాలేదు అని చెప్పబడలేదు గాని "ఆత్మ కలిగించు ఐక్యత" అని చెప్పబడింది. ఆత్మ కలిగించు ఐక్యత ప్రతి విధమైన నియమములకు లేక ఏ రకమైన విశ్వాసానికైన ఓర్చుకోడం ఓర్పు లేదా విశ్వాసముపై కాదు. "ఆత్మ కలిగించు ఐక్యత" దేని మీద స్థాపించబడాలన్న విషయమై 4 నుండి 6 వచనాల్లో పౌలు ఏడు ప్రాథమిక విషయాలను ఇస్తున్నాడు:

1. "ఒకే శరీరము"
2. "ఒకే ఆత్మ"
3. "పిలుపు విషయమై ఒక్కటే నిరీక్షణ"
4. "ఒక్కడే ప్రభువు"
5. "ఒక్కటే విశ్వాసము"
6. "ఒక్కే బాప్తిస్మము"
7. "అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే"

ఐక్యతను చూపేందుకు మనిషి చేసిన ప్రయత్నాల్లో ఈ ఏడు క్లిష్ట "ఒక్కట్ల" అంశాలు భిన్నంగా వివరించబడ్డాయి. అవి క్రొత్త నిబంధనలో పరిశుద్ధాత్ముని సూచనలకు విరుద్ధమైనవి. నూతన క్రైస్తవుడుగా, వాక్యంలో చెప్పబడిన ఐక్యతను కాపాడేందుకు నువ్వు ప్రయత్నించాలి. ఈ లక్ష్యం మీ మనస్సులో ప్రథమమైనదిగా ఉండాలి. ఎందుకంటే మీరు దేవుని వాక్యాన్ని అనుసరించేందుకు తీర్మానించుకున్నారు.

### ముగింపు విషయాలు

మానవుడు, మరియు దేవుడు నిర్ణయాలు చేస్తారు ఎన్నుకొనవలసిన దానిని దేవుడు చూపించాడు. దైవ నియమానుసారంగా జీవించుటకు సమర్పించుకున్న వారు "విశ్వాసం చేత జీవిస్తారు" అన్నది ఆయన నిర్ణయం (రోమీయులకు 1:17; చూడండి 2 కొరింథీయులకు 5:7).

దైవిక నియమానుసారం తన పిల్లలు జీవించాలని దేవుడు కోరుతున్నాడు. ఆయన తగు కారణాలను ఇచ్చి, నీతిననుసరించడం ద్వారా "జీవమును" ఎంచుకోవాల్సిన అగత్యతను వివరించాడు. అయితే బాధాకరము విషయమేమంటే, అందరూ దేవుని మార్గాన్ని కోరుకోవడం లేదు కొంతమంది క్రైస్తవులు కూడా కొన్ని మంచి నిర్ణయాలను చేయడం లేదు.

అటువంటి వారు సీనాయి పర్వతం దగ్గరనన్న ఇశ్రాయేలు వంటివారు. ఇశ్రాయేలు దేవునికి లోబడియుండేందుకు నిశ్చయించుకున్నాడు (నిర్గమకాండము 19:5-8), కొంతమంది ఇశ్రాయేలీయులు అవిధేయులయ్యారు. కొద్ది కాలంలోనే ఆ దేశం దేవునికిచ్చిన మాట నుండి వెనుదిరిగి విగ్రహాలకు మొక్కింది. వారి నమ్మక ద్రోహాన్ని మోషే గ్రహించి "యెహోవా పక్షమున వున్నవారందరూ నా యొద్దకు రండి అని పిలిచాడు!" (నిర్గమకాండము 32:26). ఇప్పుడు దేవునికి లోబడియుండాలా, వద్దా అని ఇశ్రాయేలు మరోమారు తీర్మానించుకోవాల్సి వచ్చింది.

మీరిప్పుడు క్రైస్తవులు, తీర్మానించాల్సియుంది. ప్రతి దినమూ మీ తీర్మానాల విషయంలో మిమ్ములను వెనక్కు లాగాలని, వాటి విషయంలో రాజీపడిపోవాలని సాతానుడు మిమ్ములను శోధిస్తుంటాడు. కాబట్టి ప్రతి దినము మీ తీర్మానాల విషయంలో నూతనంగా మిమ్ములను మీరు సమర్పించుకోవాలి. మీరు బబులోనులోనున్న దానియేలు, అతని ముగ్గురు స్నేహితులు వంటివారు. అన్యదేశంలో, వారి దేవునితో చేసుకున్న తీర్మానాల విషయంలో వారు రాజీ పడలేదు. ఈ నలుగురు యవ్వనస్థులు దేవునికి విధేయులుగానే యున్నారు. వారి తీర్మానం రాజీపడలేదు (దానియేలు 1:8; 3:17, 18)! మరో మంచి ప్రోత్సహకరమైన ఉదాహరణ మోషే! అతడు లోకపు భోగాలను ఆనందించేందుకు తన దైవిక తీర్మానాలతో రాజీ పడలేదు. మోషే వైఖరి, ప్రేమలక్ష్యం, దేవున్ని ఘనపరిచేందుకే తీర్మానించాయి (హెబ్రీయులకు 11:24-26). మనమూ అదే చేద్దాము!